
# తడిసి వచ్చిన మనిషి

ఇచ్ఛాపురపు జగన్నాథరావు

**రెండు రోజుల నించి జరిగినదంతా నెమరువేసుకోవడంతో మునిగిపోయిన గంగాధర్ సంతృప్తిగా చిరునవ్వు నవ్వుకుని, ఇంక ఈ ఆలోచనలు కట్టిపెట్టి ఈ రాత్రి ఎంతో ఆనందంగా గడిపే విషయం గురించి ఆలోచించాలి అని నిర్ణయించుకున్నాడు.**




చక్కటి ఫేక్టరీ తనది అయిపోయినట్టు సంతకాలూ సీళ్ళూ వున్న కాగితాలు చేప్పేక జీవితంలో మరొక మెట్టు ఎక్కినట్టు అయింది గంగధార్‌కి. ఇప్పటిదాకా లక్షలలోనే జరుగుతున్న వ్యాపారం ఈ వ్యవహారంతో కోట్లలోకి వెళ్ళింది. అన్నీ సవ్యంగా జరిగితే...!

సిగరెట్ వెలిగించి బయటకి చూశాడు గంగాధర్.

పచ్చటి చెట్లూ, దట్టమైన అడవీ కొండలని దాచి వేస్తున్నాయి. రోడ్డు పాములాగా మెలికలు తిరుగుతోంది. ప్రకృతి చాలా బాగుంటుంది అని అనుకున్నాడు గంగాధర్. మరొకసారి సిగరెట్ పొగ బయటికి వదిలాడు.

మేఘాలు చెట్ల మీద విశ్రాంతి తీసుకుంటున్నట్టు వున్నాయి. ఇదంతా చూస్తూంటే ఇంత చక్కటి అడవులు ఇక్కడ వున్నట్టు ఇన్నాళ్ళు తనకి తెలియక పోవడం ఒక లోపంగా కనిపించింది గంగాధర్‌కి. కొన్ని వేల చదరపు కిలోమీటర్ల ఈ అడవులని సంపాదిస్తే కలప వ్యాపారమూ, బొగ్గుల బిజినెస్, ఫర్నిచర్ పరిశ్రమ పేపర్ మిల్లూ పెట్టి సంవత్సరానికి తేలిగ్గా రెండు మూడు కోట్లు సంపాదించుకోవచ్చును అని అతనికి అనిపించింది. ఈ మధ్య వాళ్ళూ వీళ్ళూ చెట్లు కొట్టవొద్దనీ కొత్త అడవులను పెంచితే తప్ప మనుగడలేదనీ వానా గొడవ చేస్తున్నారు. ప్రభుత్వం వారు కూడా దానికి అనుగుణంగా ప్రకటనలు ఇస్తున్నారు. కాని దేని దారి దానిదే! కొన్ని చోట్ల ఎన్నికలొస్తే నియోజకవర్గానికి ఇన్ని వేల చెట్లు అని మధ్యవర్తులకి ఫీజు కింద చెల్లించలేదూ?




ముమ్మందు ఎలెక్షన్లు రాకపోతాయా? ఖర్చుతో కూడిన పని

గంగాధర్ కళ్ళ ముందు నేలకి ఒంగిపోతున్న పెద్ద పెద్ద చెట్లూ, యంత్రాలూ, అమ్మకాలూ, నోట్ల కట్టలూ కనిపించేయి. ఇక్కడెక్కడో పది మొక్కలు పాతించి వాటికి మంత్రిగారు నీళ్ళు పోస్తూంటే [illegible]

అన్ని పత్రికలలోనూ వేయిస్తే ఈ ప్రకృతి రక్షకుల గోల తగ్గుతుంది. మనుగడట!

ఈ దేశంలో జనాభా ప్రతీ సంవత్సరం రెండు ఆస్ట్రేలియాల జనసంఖ్యతో సమానంగా పెరిగిపోతోందని వీళ్ళకి తెలీదూ? దేశాభివృద్ధి జరుగుతుంటే కొంత మంది లాభాలు చేసుకోవడం, కొంతమంది నష్టపోవడం సామాన్యమే కదా! రేపు ఈ విషయంలో కొంత ఆలోచనా

సర్గీయా జరపాలి అనుకుని, ఈ అడవులు గంగాధర్ ఇండస్ట్రీస్, గంగాధర్ గ్రూప్, గంగాధర్ ఇంటర్నేషనల్ లాటి సంస్థలని ఎలా వృద్ధి చేస్తాయో ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాడు గంగాధర్. అతనికి చిన్న ఆకలిగా వుంది. వేడి కాఫీ తాగాలని వుంది..కాని ఈ ఏర్పాట్లు చేసుకోకుండానే అతను కారు ఎక్కేడు. ఈ రాత్రి ఊరు చేరగానే...

బయట ఒక్కసారి చీకటి పడిపోయింది.

కొండల్లో ఇలాగే అని అనుకున్నాడు గంగాధర్. లైటరు వెలిగించి టైము చూసుకున్నాడు — ఆరు ఇరవై.

"ఇంకా ఎంత దూరం వుంది?"

"అరవై మైళ్ళు వుంది సార్! ఇరవై చిల్లర ఘాటు రోడ్డూ ఆ తరువాత ప్లెయిను" అన్నాడు డ్రయివర్.

"కాస్త త్వరగాపోనీ"

"యస్సార్"

కారు అలాగే నడుస్తోంది. మరొక నాలుగైదు నిమిషాల తర్వాత వేగం పెంచే ఆజ్ఞను మరొకసారి ఇవ్వబోయాడు గంగాధర్. కాని హఠాత్తుగా వర్షం పడడం మొదలుపెట్టింది. ఉధృతంగా వొచ్చిన జల్లు గంగాధర్ ముఖం మీద పడింది. కారు అద్దాలు ఎత్తి కళ్ళజోడు తుడుచుకుని ఇదొక న్యూసెన్స్ అనుకున్నాడు అతను. ఈ రాత్రి ఆలస్యంగా చేరడం అనే ఆలోచన అతన్ని

అమ్మబాబోయ్ ! మిక్సి కాలిపోకుండ ఉండేందుకై నేను దుబ్బదాన్ని నిమిషనిమిషానికి నిలిపివేస్తుంటే నా పిండి వంటల తరగతులు రోజంతా పట్టవచ్చు. అదృష్టం కొద్దీ నేను జాన్సన్ వేరిమిక్స్‌ను ఏకధాటిగ ఒక గంటసేపు నిర్భయంగ ఉపయోగించగలను.

FREE! One Stainless Steel ANJALI Grinder attachment



ఆటోమేటిక్ కట్‌అవుట్ రిలే
మోటార్ కాలిపోకుండా
అతిగా వేడెక్కకుండా
జాగ్రత్త వహిస్తుంది





JOHNSON®
వేరిమిక్స్

JOHNSON
వేరిమిక్స్ మార్క్ III

జాన్సన్ వేరిమిక్స్/ జాన్సన్ వేరిమిక్స్ మార్క్ III శక్తివంతమైన 450 వాట్ల నిమిషానికి 18,000 పరిభ్రమణాలస్థాయిగల మోటరు కలిగి 60 నిమిషాల పాటు ఏకధాటిగ పని చేయడానికి వీలు కల్పిస్తుంది. హెచ్చు వేడిమి కలుగకుండ నివారణకై సురక్షితమైన నాలుగురకాల శీతలీకరణ వ్యవస్థ కలిగినది.

జాన్సన్ వేరిమిక్స్/ జాన్సన్ వేరిమిక్స్ మార్క్ III ఆటోమాటిక్ కట్ అవుట్ రిలే వల్ల మిక్సర్ గ్రైండర్ సురక్షితమైనది. పైగా చూడముచ్చటైనది కూడ

కర్నూలు పట్టణ పంపిణీదారులు:

ఆంధ్ర కిచెన్ వేర్ పార్కు రోడ్ కర్నూలు

BLUMAC Blumac Electricals India

కలవరపెడుతోంది. చాలా కాలం మంచి ఎదురుచూసిన రాత్రి ఇది.

కారు నెమ్మదిగా పయనిస్తోంది. వైపర్లు లయబద్ధంగా శబ్దం చేస్తూ విండ్ షీల్డ్ మీద చిన్న నదుల్లాగా ప్రవహిస్తున్న నీటిని తొలగించడానికి ప్రయత్నిస్తూ ఓడిపోతున్నాయి.

జల్లుకి ఎదుటవేపు కిటికీ దించి సిగరెట్ బయట పడేసి వర్షంలోకి చూస్తూ కూర్చున్నాడు గంగాధర్. అతనికి ఆకలి మరి కొంచెం ఎక్కువ అవుతోంది. కాని దారిలో ఏమీ దొరకవు. అక్కడా అక్కడా అడవి పల్లెలు వుంటాయి. పగలు కూడా తనలాటి వాడు తినాల్సిన వేవీ ఆ కొద్ది చిన్న దుకాణాలలో అమ్మరు. చీకటి పడుతుండగా షాపులు కట్టేసి ఇళ్లకి పోతారు వాళ్ళు. నాన్సెన్స్ అనుకున్నాడు గంగాధర్. భావిలో ఈ ప్రాంతాలలో ఫేక్టరీలు పెడితే ఇలాటి బాధ వుండదు— కనీసం కాఫీ హోటళ్ళయినా వుంటాయి.

దడదడ శబ్దంతో కారు ఆగిపోయింది.

"ఏమయింది?" అన్నాడు గంగాధర్ ఆత్రంగానూ, కోపంగానూ.

"ఇంజనుకి ఏమో అయింది సార్"

"ఏమయింది?"

"చూడాలి"

"చూడు"

డ్రయివర్ టార్చి తీసుకుని దిగేడు. క్షణికంగా వాన జల్లు కారులోకి వచ్చింది.

తాను — గంగాధర్ — ప్రయాణం చేస్తోంటే కారు ఆగిపోవడం తనకి వ్యక్తిగతమైన అవమానం అనిపించింది అతనికి. ఇక్కడ కొంత ఆలస్యం తప్పదు. అసహనంగా గడియారం చూసుకున్నాడు. ఏడు అయింది.

చాలాసేపటి దాకా డ్రయివర్ రాలేదు. కారు నించి అవతల వర్షపు రొదలో గంగాధర్ పిలుపు వాడికి అందే వీలులేదు. బానెట్ మీదకి తెరిచి వుంది. ఏమి జరుగుతుందో అతనికి తెలియడంలేదు.

చివరికి బానెట్ మూసి కారులోకి వచ్చాడు డ్రయివర్. పూర్తిగా తడిసిపోయాడు. దీపాలు ఆర్పి కారు స్టార్ట్ చేశాడు. చిన్న మూలుగు అంతే.

"ఏమయింది?" అన్నాడు గంగాధర్ కోపంగా.

"డిస్ట్రిబ్యూటర్ సార్. పని చెయ్యడంలేదు"

"ఏంచేత?"

"ఫెయిలయింది"

"ఎలా?"

"తెలీదు సార్"

గంగాధర్‌కి చాలా కోపం వచ్చింది. ఆ రాత్రి అతను ఎదురు చూస్తున్న ఆనందం చెయ్యి జారిపోతోంది. అంతకన్నా ముఖ్యం తనకి ఆకలి వేస్తోంది. తన దగ్గర డబ్బు వుంది. మేలైన 'స్కాచ్ విస్కీ' వుంది. కాని తినడానికి ఏమీలేదు.

"ఏం చెయ్యాలిప్పుడు?"

"చుట్టుపక్కల ఏదైనా ఊరు వుంటే వెళ్ళి దీపం తెస్తాను సార్"




దీపావళిసంబరం

"టార్చిలైట్ వుంది కదా?"

"ఈ పది నిమిషాలలోనూ బేటరీలు డౌన్ అయ్యాయి సార్! హెడ్ లైటుతో పని జరగదు. అర గంటలో ఆ బేటరీ కూడా డవునవుతుందని భయంగా వుంది. వర్షంకదా సార్!"

డ్రయివర్ మీద అరిచి లాభం లేదు. తినడానికేమైనా తెమ్మని వాడికి చెప్పి లాభంలేదు. ఈ చీకటిలో — అరణ్యంలో — ఒక్కడూ కారులో కూర్చునే ఆలోచన కూడా భయంకరంగా వుంది.

ఏం చెయ్యాలి?

"నీకు రిపేరు రాదూ?"

"వొచ్చును సార్. కాని ఈ చీకట్లో అవదు. ప్రయత్నించాను"

"దారిన పోయే కారేదైనా వొస్తే ఆపు, వాళ్ళ డిస్ట్రిబ్యూటర్ తీసుకో. వందో మరో పాతికో ఇయ్యి."

"చిత్తం సార్! ఈ దారిన ఎక్కువ కార్లు పోవు. తమది ఫారిన్ కారు. కుదిరితే అలాగే చేస్తాను."

ఈ కారు తనకి నాలుగు లక్షలకి అమ్మిన అలహా మందరం జ్ఞాపకం వొచ్చాడు గంగాధర్‌కి. నలభై వేలు తిరిగిందని అన్నాడు కాని ఏ లక్ష మైళ్ళో తిరిగి వుంటుంది. రేపు వాడి పని పట్టాలని అనుకున్నాడు.

కాని ఇప్పుడేం చెయ్యాలి?

కడుపులో విపరీతమైన ఆకలి దహిస్తోంది, వేధిస్తోంది. మసాలా దోసెలూ, చికెన్ టిక్కాలూ, పొగలు కక్కే ఫిల్టర్ కాఫీ అతనికి మాటిమాటికీ జ్ఞాపకం వొస్తున్నాయి.

మెరుపుల తళుకుల్లో చుట్టూ చెట్లు-భూతాల్లా దయ్యాలలాగా కనిపిస్తున్నాయి. గంగాధర్ ది గ్రేట్ ఇండస్ట్రియలిస్ట్ అండ్ బిజినెస్ మాన్ కడుపు నిండా భోజనం కోసం కలలు కంటున్నాడు.

ఎవరైనా తన ఆకలి తీరిస్తే వాళ్ళకి ఏ పారితోషికమైనా ఇవ్వడానికి అతను సిద్ధంగా వున్నాడు. వెయ్యి రూపాయిలా? సరే. మీ వాడికి ఉద్యోగమా? సరే ...

నాలుగైదు గంటలు గడిచిపోయినట్టుంది.

లైటరు వెలుగులో గడియారం చూస్తే కేవలం నలభై నిమిషాలు మాత్రం గడిచాయని అతనికి తెలిసింది. చర్చలలో పడి లంచ్ కేవలం సూప్ సాండ్విచ్‌లతో సరిపెట్టుకున్న గంగాధరానికి ఆకలి బాధ బాగా తెలిసి వస్తోంది. ఈ డ్రయివర్ 'యూస్లెస్ ఫెలో'లా వున్నాడు. కారు సవ్యంగా నడిపించే బాధ్యత వాడిది. ఇలాటిదేమేనా జరిగితే తనకి బాధ కలగకుండా చూసే బాధ్యత మాత్రం వాడిది కాదూ? వర్షంలో తడవడం అంటే భయం వాడికి! హాయిగా కారులో కూర్చున్నాడు. రేపు వీడిని తీసెయ్యాలి. మంచి రిలయబుల్ మనిషిని పెట్టుకోవాలి.

"డ్రయివర్!"

"చిత్తం సార్"

"నేను - ఒక నిమిషం కిందికి దిగుతాను ..."



# గరీబీ

గరీబీ హటావో
దునియా కో జగావో
గులామీ మిటావో
జీవన్ కో బఢావో

జగ, జగ, జగ హై
దగా, దగా, దగా

పొట్టనిండ మెతుకులేని
వెల్లకింద బ్రతుకులు
కంటినిండా నిద్రలేని
గల్ల మీద కునుకులు

జగ, జగ, జగ హై
దగా, దగా, దగా

ముళ్ళమీద నడకలు
బురదలోన పరుగులు
పరదలోన అరుపులు
నింగిలోన మెరుపులు

జగ, జగ, జగ హై
దగా, దగా, దగా

తుదకు
మోసగాళ్ళుగా, దివ్వగాళ్ళుగా
కులటలుగా మారినారు
రోగులుగా మిగిలినారు
ఆకలి రొద, మనుషుల సొద
తీరునపుడు మారునోయ్
మలినమంతా తొలగునోయ్
బ్రతుకులపుడు మెరుగౌనోయ్

జగ, జగ, జగ హై
దగా, దగా, దగా

గరీబీ హటావో
దునియా కో జగావో
జగాలో, జగాలో, జీవన్ కో బఢావో

—అంట్యాకుల
పైడిరాజు

"తడిసిపోతారు సార్!"

"కాని తప్పదు ..."

"దిగవొద్దుసార్! పురుగులు వుంటాయి. రెండో వేపు తలుపు తీస్తాను ..."

డ్రయివర్ దిగి వొచ్చి తలుపు తీసిపెట్టి వెళ్ళి పూర్చుని, మళ్ళీ వచ్చి తలుపు వేశాడు. గంగాధర్ సిగరెట్ వెలిగించాడు.

ఐదు వేలు కాదు - పది వేలు.

ఒకడికి కాదు ఉద్యోగం, ఇద్దరికీ.

అతనికి కన్నీరు వచ్చేలాగా వుంది. ఆకలి. ఒంటరి తనం. భయం. ఈ రాత్రి ఎలాగ గడవాలి? వేడి వేడి అన్నమూ, సాంబారూ, ఆవకాయా వుంటే ...

పదిహేను వేలు.

అతను కళ్ళు మూసుకున్నాడు. చాలా నీరసంగా వుంది. వర్షం తగ్గింది. మెరుపులు లేవు, రొద లేదు. కాని చెట్ల ఆకుల మీద నిలిచిన నీటిబొట్లు కిందకి పడుతున్నాయి. చుట్టూ ఎక్కడా దీపం లేదు. ఈ దిక్కుమాలిన అడివిలో ...

క్షేమంగా ఊరు చేరితే అర్చన చేయిస్తాననీ, అన్న దానం చేయిస్తానని గంగాధర్ వేరు వేరు దేవుళ్ళకి మొక్కుకున్నాడు. ఒకటేమిటి, నెలకొకసారి పెద్ద అన్న దానం చేయించాలని నిర్ణయించుకున్నాడు.

కారులో చీకటి తాత్కాలికంగా వెలుతురుకి చోటిచ్చింది.


మెరుపు కాదే! ఏదైనా కారు వస్తోందా?

డ్రయివర్ తలుపు తీస్తున్నా గంగాధర్ కేక పెట్టాడు.

మళ్ళీ కాంతి. వెనుదిరిగి చూస్తే ఈసారి గంగాధర్‌కి హెడ్ లైట్లు కనిపించేయి. దారి ఒంపుల్లో అవి ఒకసారి కనిపించీ, ఒకసారి కనపించకుండా దగ్గరపడుతున్నాయి.

అతి వేగంతో గంగాధర్ ఆలోచనలు తన ఆకలి మీదా, ప్రయాణం మీదా, కారు రిపేరు మీదా ఎగిరాయి. ఆ వచ్చే కారు అసలు ఆగకపోతే?

ఎంతకావాలన్నా ఇస్తాను. ఏం కావాలన్నా చేస్తాను అని




గంగాధర్ మనసులోనే అనుకున్నాడు. బయటికి అనే ఓపిక లేదు.

కారు పక్కన జీపు ఆగింది.

డ్రయివర్ అర నిమిషంలో వివరాలన్నీ చెప్పేడు.

జీపు స్టీరింగ్ ముందు కాకీ బట్టలు వేసుకుని ఓవర్ కోట్ కప్పుకున్న మనిషి కూర్చున్నాడు. ఈ సమయంలో ఈ పరిస్థితుల్లో అతను డ్రయివరే అయి వుంటాడు అన్న నిర్ణయానికి వచ్చి "డిస్ట్రిబ్యూటర్ చెడింది. రిపేరు చేతనవునా?" అన్నాడు గంగాధర్.

"నాకు తెలీదు. పది కిలోమీటర్ల అవతల టీ ఎస్టేట్ వుంది. వాళ్ళకి తెలుసునేమో!" అన్నాడతను.

"నేను అర్జెంటుగా వెళ్ళాలి. రాత్రి ఇంటికి చేరాలి."

"అయే పని కాదు ..."

"డబ్బిస్తాను. ఫిఫ్టీ? సెవెంటీ? కాదూ? సరి. వన్ హండ్రెడ్. సరేనా?"

"కుదరదు. మీకిక్కడ టాక్సీలు దొరకవు. ఈ వర్షానికి రోడ్డు కూడా పాడయి వుంటుంది. ఈ రాత్రి ప్రయాణం జరిగేది కాదు."

"టూ హండ్రెడ్."

జీపులో వున్న అతను నవ్వి "టూ లాఖ్ అయినా లాభం లేదు. మీకింక ఏ సహాయమైనా కావాలా?" అన్నాడు జీపు స్టార్ట్ చెయ్యడానికి సిద్ధపడుతూ.

"ఏదీ హోటల్? ఏమైనా తినడానికి దొరికితే ..."

"ఇక్కడ హోటల్స్ లేవు. కాని నాతో రండి."

బ్రీఫ్‌కేస్ తీసుకుని గంగాధర్ జీపులో ఎక్కాడు. సీటు తడిసి వుంది. అడవుల్లో, కొండల్లో వుండేవాళ్ళకి మేనర్స్ ఏం తెలుస్తాయి? అనుకున్నాడు.

"అతని మాట ఏమిటి?" అన్నాడు జీపులోని మనిషి కారు డ్రయివర్‌ని చూపిస్తూ.

"కారుతో వుండడం అతని డ్యూటీ. చాలా ఖరీదైన కారు."

"కాని కదలదు కదా! భయం ఏమిటి? అతనూ మనిషే కదా! రమ్మనండి."

వాదనకి చోటులేని ఆ కంఠస్వరం విని వెంటనే డ్రయివర్‌ని పిలిచి "సూట్‌కేస్ తీసి లే" అన్నాడు గంగాధర్. సూట్‌కేస్ తీసుకుని వొళ్ళో పెట్టుకుని బ్రీఫ్‌కేసు డ్రయివర్‌కి ఇచ్చేడు. జీపు కదిలింది. మరొకసారి కదలగలగడం, భయంకరమైన ఆ ఒంటరితనం నుంచి, చీకటి నుంచి దూరానికి రాగలగడం గంగాధర్‌ని కొంత తేలిక పడనిచ్చాయి.

జీపు వేగంగా వెడుతోంది. ఎన్నో వొంకరలు తిరిగి వున్న ఆ రోడ్డు మీద జీపుని నడపడం బట్టి డ్రైవర్‌కి చాలా అనుభవం, వాకవక్యము కాక రోడ్డు ప్రతీ మీటరూ బాగా తెలిసి వుండాలని అనుకున్నాడు గంగాధర్. కడుపులో ఏమైనా పడితే మరో వంద రూపాయిలు ఆశ చూపెట్టి ప్రయాణం సాగించాలి అని కూడా అతను మరొకసారి అనుకున్నాడు.

"ఎక్కడ పనిచేస్తున్నావు?" అని అడిగాడు గంగాధర్ తన సూట్‌కేస్‌ని గట్టిగా పట్టుకునే ప్రయత్నం చేస్తూ. అదివాలా బరువుగా వుంది.

"ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌లో."

"చాలా కాలం అయిందా?"

"పదిహేను ఏళ్ళయింది."

ఓ! గవర్నమెంట్ డ్రయివరన్నమాట! అనుకున్నాడు గంగాధర్. ఫరవాలేదు. ఒక్కసారే మరొక వంద ఇవ్వనక్కరలేదు. పాతికా, మరో పాతికా. అంతే. పని జరుగుతుంది. లేకపోతే మా ఇద్దరినీ తీసుకుని వచ్చి వుండడు.

ఆ ఆశతోపాటు గంగాధర్‌కి చిన్న అనుమానం కూడా కలిగింది. తాను బరువైన ఈ సూట్‌కేస్‌ని ఇలాగ పట్టుకుంటే ఆ లోపల చాలా వుంది అని ఈ డ్రయివర్‌కి తెలియకుండా వుంటుందా? ఈ ప్రాంతంవాడు కనుక ఎవరినో పిలిచి మా ఇద్దరినీ ఫినిష్ చేసేస్తే? ఈ అడవులలో తమ శరీరాలని ఎక్కడ పారేసినా అడిగే వాళ్ళు వుండరు.

"ఇన్నాళ్ళూ ఇక్కడేనా?"

"కాదు. చాలా చోట్ల పనిచేశాను."

"నేను నాలుగు కంపెనీలకి మేనేజింగ్ డైరెక్టర్‌ని. నా దగ్గర డ్రయివర్లే సుమారు ఇరవై మంది వున్నారు. ఆ కారు చూశావుగా! అది నాలుగున్నర లక్షలకి కొన్నాను. మినిష్టర్లూ, ఐ.జి., డి.ఐ.జి. వస్తే ఆ కారులోనే తిరుగుతారు."

"అలాగా!"

"అవును. నువ్వివాళ చేస్తున్న ఉపకారం మరిచిపోను. అలా దారిలో నిస్సహాయంగా ఆగిపోవడం నాకు అలవాటులేని పని."

డ్రయివర్ తల ఊపేడు.

"గంగాధర్ - అది నా పేరేలే. గ్రూప్ కంపెనీలని గురించి తెలుసా?"

"తెలీదు."

"నీ పేరేమిటి?"

"చలపతి"

"చూడు చలపతీ! ఎక్కడైనా కాఫీ గాని, టీ గాని తాగి మళ్ళీ బయలుదేరితే త్రీ అవర్స్‌లో మా వూరు వెళ్ళిపోతాం. అవునా?"

"వెళ్ళగలిగితే..."

"పెట్రోలు ఖర్చు నేను పెట్టుకుంటాను. టూ ట్వెంటీఫైవ్? పోనీ, రౌండప్ చేద్దాము. టూ ఫిఫ్టీ..."

చలపతి మాట్లాడలేదు. జీపుని అతి చాకచక్యంగా ఒక అడవి దారిలోకి మళ్ళించాడు. ఎదురుగా చిన్న బంగళా వుంది. లోపల మంచి దీపాలు కనిపిస్తున్నాయి. గంగాధర్‌కి ప్రాణం లేచి వచ్చింది. కరెంటు వున్న దగ్గర నాగరికత వుండి తీరుతుంది.

జీపులో నుంచి దిగి ఇద్దరూ లోపలికి నడిచారు డ్రైవరు ఆ సూట్‌కేసు తీసుకుని వెనకాల నడిచాడు.

చక్కటి హాలు వుంది. రెండు సోఫాలూ, అలంకరణా, కర్టెన్లూ చూస్తే ఈ అడవుల మధ్య ఇంత నాగరికత వుందా అనిపించేలాగ వుంది.

"ఎవరిది ఈ బ్యూటిఫుల్ బంగళా?"

"కన్సర్వేటరుది. మీరు ఆ గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకోండి. తడిసినట్టు వున్నారు."



చిత్రం: లక్ష్మీచంద్రశేఖర్

# పతాక సన్నివేశం

రాజీ పడక పోవడమంటూ వుండదు
ఖచ్చితమైన విలువల్లేవు కనుక
గాయాల ప్రసక్తి రాదు గుండె లేదు కనుక
మిత్రత్వం నటిస్తూ నిరంతరం నడుస్తూ
ఒకే దారిలో వున్నాం
తప్పనిసరితనం పోషించాలి కనుక
మన హిపోక్రసీ అడుగుల కింద ఊపిరాడక రోడ్డు
మలుపు దాటి పారిపోతుంది
లెక్కలేనన్ని మాట కచ్చేరీలున్నాయి
నిశ్శబ్దాల గుండె కుషన్‌లో
గుండుసూదులు గుచ్చేందుకు
ఎవరికి వారే తమ సొంత చీకాకుల భయావర్తాల నుండి
చేదెక్కిన వాస్తవాల నుండి
ముఖాన్ని ప్రశాంతంగా వుంచడమే కష్టం
ఆకాశాన్నీ భూమినీ అద్భుతీకరించాలని
వాగ్దానాలు చేసుకోడం పతాక

—కొండేపూడి నిర్మల

"ఫరవాలేదు."

"మీ ఇష్టం. కాని ముఖం కడుక్కోండి. టీ తాగుదాం."

గంగాధర్ ఆ గదిలోకి వెళ్ళాడు. చాలా నీట్‌గా వుంది. ఉపయోగానికి సిద్ధంగా శుభ్రమైన బెడ్. టాయిలెట్‌లోకి వెళ్ళి ట్యాప్ తిప్పేడు. నీళ్ళు వచ్చాయి. ముఖం కడుక్కుని, అక్కడ సిద్ధంగా వున్న తువ్వాలుతో తుడుచుకున్నాడు.

బయట మళ్ళీ వర్షం ప్రారంభించింది.

ఈ కాంతి రక్షణా మధ్య ఇందాకటి దిక్కుమాలిన పరిస్థితి ఇంకా భయంకరంగా కనిపించింది. తానెవరో తెలియకుండానే ఈ చలపతి ఇంత మర్యాద చేయడం గంగాధరానికి ఆనందంగానూ, గర్వంగానూ కూడా వుంది. రిలీఫ్‌లో ఆనందం. తన హోదాని చలపతి గ్రహించగలిగాడని గర్వం.

అతను బయటకు వచ్చేసరికి ప్లేటులో వేడి పెసరట్లూ, చట్నీ వచ్చాయి. ఆ సువాసనకి గంగాధర్ వివశుడు అయిపోయాడు.

"వెరీగుడ్. థాంక్యూ"

ఆ క్షణంలో చలపతి అడిగితే గంగాధర్ ఏమైనా సరే ఇచ్చి వుండేవాడు. ఆకలి నకనకలాడుతోంది. పెసరట్లు చాలా బాగున్నాయి.

ప్లేటు తీసుకుని గంగాధర్ తినడం మొదలు పెట్టాడు. చలపతి ఎదురుగా సోఫాలో కూర్చుని చక్కటి కప్‌లో టీ తాగుతున్నాడు. అతనంత చనువు తీసుకోవడం గంగాధర్‌కి నచ్చలేదు. కాని ఏమీ అనగలిగే పరిస్థితిలో లేడతను.

వద్దు వద్దంటూనే నాలుగు పెసరట్లు తిన్నాడు గంగాధర్. గంట క్రితం అనుభవించిన ఆకలి, నీరసము, బాధ, నిస్సహాయత క్షణ మాత్రం మనసులోకి వచ్చి వెంటనే మాయమయాయి. ఈ రాత్రికి ఇంటికి వెళ్ళగలగడం గురించే ఆయన ఆలోచిస్తున్నాడు.

"కన్సర్వేటర్‌గారు ఇక్కడికి తరచుగా వస్తారా?" అని అడిగాడు గంగాధరం వేడి వేడి టీ చప్పరిస్తూ.

చలపతి చిరునవ్వుతో "రాకేం! వస్తూనే వుంటారు" అన్నాడు.

"వస్తే ఈ రోజు నేనిక్కడ ఆతిథ్యం తీసుకున్నానని చెప్పు. ఆయన తప్పకుండా సంతోషిస్తాడు. నా విజిటింగ్ కార్డు ఇక్కడ పెడుతున్నాను. ఆయనకు అందేలాగ చూడు. మా ఊరు వస్తే తప్పకుండా మా ఇంటికి రావాలని చెప్పు. ఏం?" అన్నాడు గంగాధరం విజిటింగ్ కార్డు టేబుల్ మీద పెడుతూ.

"అలాగే" అన్నాడు చలపతి ఆ కార్డుని పరిశీలిస్తూ.

"నువ్వూను. ఈ రోజు నీ సాయం లేకపోతే కాళరాత్రిగా అయిపోయి వుండేది. చాలా థాంక్స్"

"దానిదేముంది లెండి. మీరు కొంచెం రెస్టు తీసుకోండి. డిన్నర్ తీసుకుని నిద్రపోదురుగాని."

"అలాగే కాని, నేను ఈ రాత్రి ప్రయాణం చేసి వెళ్ళే పద్ధతి లేదూ? పోనీ... మరెవరూ దొరక్కపోతే నీ జీపు వుంది కదా! అయ్యగారికి తెలియనక్కరలేదు. నీ శ్రమ వుంచుకోను..."

"అది కుదిరే పని కాదు లెండి..."

చలపతి ఖచ్చితంగా చెప్పేడు. బయట వర్షం మళ్ళీ ప్రారంభం అయింది.

"అన్నట్టు మీ కన్సర్వేటరుగారి పేరేమిటి? ఈసారి హైదరాబాద్ వెడితే సి.ఎం.తోను, ఫారెస్ట్ మినిష్టరుతోను మాట్లాడి ఆయనకు ప్రమోషన్ వచ్చేలాగ చూస్తాను." అన్నాడు గంగాధర్.

చలపతి చిరునవ్వుతో "ఆయన పేరు వి.పి. మెట్టా. కాని ఆయన కోసం మీరు మాట్లాడాలని అనుకోను" అన్నాడు చలపతి.

"ఏం? ఆయన విషయాలు నీకు అంత బాగా తెలుసునా?" అన్నాడు గంగాధర్ కొంచెం చిరాకుతో.

"తెలుసును. ఆయన నాకు చాలా సన్నిహితులు.

ఇక్కడ నుంచి వెళ్ళాలని లేదాయనకు'' అన్నాడు చలపతి.

''ప్రమోషన్ చేతిలోకి వస్తే పరుగుమీద వెడతాడులే. పెద్ద ఉద్యోగాలు ఎలా వుంటాయో నీకు తెలీదు'' అంటూ ఆవులించాడు గంగాధర్. ఈ డ్రయివర్‌తో అనవసర సంభాషణ చెయ్యడం అతని కిష్టం లేదు. ఈ మెహతా ఎవరో పీడ బుట్టలో పడినట్టు వుంది. ఒకసారి చివాట్లు పెట్టించాలి అనుకున్నాడు.

''మీ డిన్నర్ రడీగా వుంది. తిని నిద్రపోండి.'' అని చెప్పి చలపతి నౌకరుని పిలిచి ఆజ్ఞాపించేడు. అధికారం బాగా చెలాయిస్తున్నాడే అనిపించింది గంగాధర్‌కి.

భోజనం మహా రుచిగా వుంది. ఒద్దంటూనే తిని వెళ్ళి నిద్రపోయాడు గంగాధర్. తెల్లవారి లేచేసరికి వెండిపూత లాంటి ఎండ వచ్చింది.

కాఫీ తాగి స్నానం చేసి బయటకు వచ్చేసరికి బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా వుంది. గంగాధర్‌కి ఆకలి లేదు. ఎప్పుడూ అలవాటు లేనంత తిన్నాడు నిన్న. కొంచెం తిని ''నా ప్రయాణం మాట ఏమిటి? డ్రయివరెక్కడ?'' అన్నాడు.

''టిఫెన్ తింటున్నాడు. మీ కారు రిపేరు అయింది. మీరు ఇంటికి చేరాక చెకప్ చేయించండి'' అన్నాడు చలపతి.

గంగాధర్ నమ్మలేకపోయాడు.

''నిజంగా? ఎవరు చేశారు?''

''మీ డ్రయివరూ, నేనూను. ఉదయం ఇక్కడికి తెచ్చి అవసరమైన మరామతు చేశాం.''

''గుడ్. నీకు మెకానిజమ్ కూడా వచ్చా?''

''కొంచెం...''

''డ్రయివర్ని... నా డ్రయివర్ని పిలు. వాడికి ఛాన్సు దొరికితే తింటూనే వుంటాడు.''

ప్యూను వెళ్ళి డ్రయివర్ని పిలుచుకుని వచ్చాడు.

డ్రయివర్ని చూస్తూనే గంగాధరానికి కోపం వచ్చింది. ''ఏమయ్యా! రాత్రి బద్ధకించి వుండకపోతే నా టైము వేస్టు అయి వుండేది కాదు. ఈ చిన్న రిపేరు కోసం నా ప్రోగ్రాం పాడుచేశావు'' అన్నాడు.

## ఆ క్షణాలు

ఆ క్షణాలు...
ఓహ్! అవెంత అపూర్వమైనవి.
ఇరవై వసంతాల జీవితంలోనూ
ఎన్ని జ్ఞాపకాల దొంతరలు!
మరెన్ని అనుభవాల పరంపరలు!
కాలం వాటన్నిటిపై పన్నిన
మంచు తెరను జార్చినా
కనిపించని హస్తాలు కఠినమైన
కంటకాలను పేర్చినా
నిన్ను రోజూ చూస్తూనే వున్నా
నీలోని నిన్ను నిన్నుగా
గుర్తించిన ఆ తీయని క్షణాలు
మాయని మాధుర్యాలు కేవలం
కొన్ని క్షణాలే అయినా
అవి నా ఎదలో ఇంకా హత్తుకుని
ఆలోచనలలో అమరమై వున్నాయి నేస్తం
కాలం తన మరపు తెరను జార్చలేని విధంగా
అలౌకికానందానికి నను చేర్చే దివ్య పథంగా

\- జి. లక్ష్మి

''అయ్యగారు చేశారు సార్! ఉదయం నాలు గున్నర నుంచి రెండు గంటలసేపు పనిచేశారు.''

''ఏ అయ్యగారు?''

''కన్సర్వేటర్‌గారు సార్!'' అన్నాడు డ్రయివర్ చలపతిని చూపెడుతూ.

''ఈయన కన్సర్వేటరుగారా?''

''అవున్సార్! మీకు తెలీదా?''

గంగాధర్ సమాధానం ఇవ్వలేదు. తాను గ్రహించుకోలేనందుకు అతనికి కోపంగా వుంది.

గంగాధర్ చలపతివేపు చూసి ''ఈ పొరపాటులో మీ భాగం కూడా వుంది. మీరు చెప్పలేదు'' అన్నాడు.

''మీరు అడగలేదు. కానీ ఏమైందనీ? మీరు ఒక్క రాత్రి మా ఆతిథ్యం తీసుకున్నారు. అది మా అదృష్టం.''

''మీ మిసెస్... ఆమెకీ నేను థాంక్స్ చెప్పాలి.''

చలపతి రేవతిని పరిచయం చేశాడు. ఆమెకి ఇరవై రెండు కన్న వయసు వుండదు. పువ్వులాంటి రంగూ, అందమూను. అతనికి చలపతి మీద ఈర్ష్య కలిగింది. కాంట్రాస్టుగా వున్న తన భార్య జ్ఞాపకం వచ్చింది.

'తాను ఎవరో చెప్పకుండా చలపతి తనని ఆట పట్టించాడు' అన్న ఆలోచన గంగాధర్‌కి ఇబ్బంది కలిగించింది. తనని ఫూల్ చెయ్యాలని కాకపోతే ఏమిటి?

రాస్కెల్! గంగాధర్‌ని ఆట పట్టించడం ఒక సరదా అనుకున్నాడులా వుంది. నా తడాఖా చూపిస్తాను. ఎం.ఎల్.ఎ.తో చెప్పి వాడి పొగరు అణుస్తాను. అడవి మనిషి ఏమనుకుంటున్నాడో! అనుకున్నాడు గంగాధర్.

ఆలోచించిన కొద్దీ అతనికి చలపతి మీద కోపం ఎక్కువ అవసాగింది. అతను చేసినది క్షమించరాని నేరం.

''త్వరగా పోనీ డ్రైవర్!'' అన్నాడు గంగాధర్.

డ్రయివర్ కారు వేగం కొద్దిగా పెంచేడు. సిగరెట్ వెలిగించి 'రాస్కెల్' అని అనుకుని గట్టిగా దమ్ములాగి సీటుకి సుఖంగా జారబడి కళ్ళు మూసుకున్నాడు గంగాధర్.

వాళ్ళిద్దరి మీదా కక్ష సాధించాలి.

రాస్కెల్స్.

సిగరెట్ క్రమంగా నుసి అవుతోంది.

రేవతికి ధన్యవాదాలు చెప్పి బయలుదేరాడు గంగాధర్. కారు సాఫీగా పోతోంది. తడిసిన చెట్ల మీద ఎండ పడి అవన్నీ స్నానం చేసిన దేవకన్యలు స్వాగతం చెబుతున్నట్టు రోడ్డుకి రెండువేపులా కనిపిస్తున్నాయి. కడిగిన ప్రకృతి ఎంతో ఆనందకరంగా వుంది.

కాని గంగాధర్ ఇదేమీ పట్టించుకోలేదు. అతని ఆలోచనలు ఊరు చేరగానే చెయ్యవలసిన పనుల మీద వున్నాయి. వాటిని గురించి ఒక నిర్ణయానికి రాగానే అతనికి రేవతి, ఆమె చిరునవ్వు; చలపతి, అతని చిరునవ్వూ జ్ఞాపకం వచ్చాయి.

